# UGT-SN101

B.A. /B.Sc./B.Com.(Genl.)/B.Com.(CAS)/B.B.A./B.C.A.
DEGREE EXAMINATION, JUNE - 2022
Modern Indian Language Telugu

ప్రాచీన తెలుగు సాహిత్యం

(Semester - I) (CBCS Pattern)
(w.e.f. 2021-22 Admitted Batch)(New Regulation)

**Time : 3 Hours** **Max. Marks : 75**

---

## సెక్షన్ - ఎ

I. క్రిందిపద్యాలలో ఒక దానికి ప్రతిపదార్థ తాత్పర్యాన్ని వ్రాయండి. (8)

అ. జలజ భవాండమంతయును జర్జరితం బగుచుండ వ్రచ్చిమున్

గులగిరు లుర్విమీఁ ద వడిఁ గూలఁగఁ ద్రోచి జగంబు లబ్ధులన్

గలిపి మహాబ్ధులన్నియును గంజభవాండము మేర కక్కడన్

వెలువడఁ జల్లి రౌద్రగతి విశ్వము నిప్పడ సంహరించెదన్

లేదా

రాజ గృహంబు కంటె నభిరామముగా నిలుగట్టఁగూడ దే
యోజ నృపాఁలు డా కృతికి నొప్పగు వేషము లాచరించు నే
యోజ విహారముల్ సలుప నుల్లమునం గడువేడ్క సేయు నే
యోజ విదర్భుఁడై పలుకు నొడ్డులకుం దగదట్లు చేయఁగన్.

II. క్రింది పద్యాలలో ఒక దానికి పాద భంగం లేకుండా పూరించండి.

అ) ఉత్తమ మధ్యమాధము --------- దప్పకుండగన్. (1 × 3 = 3)

లేదా

ఆ) హరి మర్ధింతుమొ? --------- రౌద్రాకృతిన్.

III. క్రింది వానిలో నాల్గింటికి సందర్భసహిత వ్యాఖ్యలు వ్రాయండి.(4 × 3 = 12)

1) ఋణములిత్తె యుత్తమ బుద్ధిన్.

2) విశ్వము నిప్పడ సంహరించెదన్.

3) శుభము లొదవు నాపద లడఁగున్.

4) పారిపోనిచ్చిన బ్రదుకుదుమయ్య

5) బాగుగా నమ్మించి పంప వచ్చితిమి.

6) ఉండుటిది న్యాయమె లతాంగీ!



Scanned with OKEN Scanner

IV. క్రింది వానిలో నాల్గింటికి సమాధానాలు వ్రాయండి. (4 × 3 = 12)

1) రాజులు భృత్యులను ఎలా ఆదరించాలి?

2) కోపంతో ఉన్న పరమేశ్వరుడితో గణాధిపతులు ఏమని చెప్పారు?

3) రాజ సేవకులు చేయరాని పనులు ఏవి?

4) పారిపోతున్న తన సైన్యమునకు నరసింహరాజు చెప్పిన ధైర్యవచనములేవి?

5) త్రిజట స్వప్న వృత్తాంతాన్ని తెల్పండి.

6) రాజులు చేయకూడని దోషాలను తెల్పండి.

V. ఈ క్రింది వ్యాస రూప ప్రశ్నలలో మూడింటికి సమాధానాలు వ్రాయండి.

(1 × 8 = 8)

1. అ. రాజనీతి కథాంశాన్ని తెల్పండి.

లేదా

ఆ. 'దక్షయజ్ఞం' ఆధారంగా నన్నెచోడుని కవితా వైభవాన్ని తెల్పండి.

2. అ. 'ధౌమ్య ధర్మోపదేశం' ఆధారంగా తిక్కన కవితా రీతులను తెల్పండి.

(1 × 8 = 8)

లేదా

ఆ. 'పలనాటి బెబ్బులి' పాఠ్యాంశ కథను తెల్పండి.

3. అ. సీత రావణుని నిందిస్తూ, రాముని కీర్తిస్తూ చెప్పిన విషయాలేవి?

(1 × 8 = 8)

లేదా

ఆ. 'సీతా రావణ సంవాదం' ఆధారంగా మొల్ల కవితా రీతులను తెల్పండి.



Scanned with OKEN Scanner

## సెక్షన్ - బి

VI. ఈ క్రిందిపదాలలో నాల్గింటిని విడదీసి సంధి పేరు వ్రాయండి. (4 × 1 = 4)

1. వృద్ధోప సేవ
2. రాజాన్వయము
3. అరుగుదురుగావున
4. తదవసరము
5. ఎచ్చోట
6. కనుఁగొను

VII. ఈ క్రిందిపదాలలో నాల్గింటికి విగ్రహ వాక్యం రాసి సమాసాల పేరు తెల్పండి. (4 × 1 = 4)

1. ఉగ్రానలము
2. పయోనిధి
3. అభ్రగజము
4. మూకాందులు
5. సమచిత్తుడు
6. అసాధ్యము

VIII. ఈ క్రింది వానిలో ఒక దానికి లక్ష్య లక్షణ సమన్వయం చేయండి. (1 × 4= 4)

1. ఉపమాలంకారం
2. లాటానుప్రాస

IX. ఈ క్రింది ఒక దానికి లక్షణాలు తెల్పి, ఉదాహరణతో సమన్వయం చేయండి. (1 × 4 = 4)

1. చంపకమాల
2. ఆటవెలది



Scanned with OKEN Scanner

[Total No. of Pages : 4

# UGT - SN101

## B.A./B.Com.(Genl)/B.Com.(CAS)/B.Sc./BBA/BCA DEGREE EXAMINATION, AUGUST - 2021
## (First Semester) (CBCS Pattern) (Regular)

### జనరల్ తెలుగు

### ప్రాచీన తెలుగు సాహిత్యం

(w.e.f. 2020-21 Admitted Batch)

**Time : 3 hours** **Max. Marks : 75**

---

<u>సెక్షన్ - ఎ</u>

**I.** ఈ క్రింది పద్యాలలో ఒకదానికి ప్రతిపదార్థ తాత్పర్యాన్ని వ్రాయండి. (8)

అ) బహు ధన ధాన్య సంగ్రహము బాణశరాసన యోధవీర సం
గ్రహము నిరంతరాంత రుదకంబులు ఘాసరసేంధ నౌఘసం
గ్రహము ననేక యంత్రములుఁ గల్గి యసాధ్యము లై ద్విషద్భయా
వహ లగుచుండ నొప్పునె భవత్పరి రక్ష్యము లైన దుర్గముల్.

లేదా

ఆ) ఎండకు వాన కోర్చి తనయిల్లు ప్రవాసపుఁ జోటు నాక యా
కొండు నలంగుదున్ నిదురకుం దఱి దప్పెడు డప్పి పుట్టెనో
క్కండున యెట్లొకో యనక కార్యము ముట్టిన చోట నేలినా
తం డొక చాయ చూపినను దత్పరతం బనిసేయు టొప్పగున్.



Scanned with OKEN Scanner

II. ఈ క్రింది పద్యాలలో ఒకదానికి పాదభంగం లేకుండా పూరించండి. (1 × 3 = 3)

అ) ధరణిపు చక్క.....................నీతి కొల్వునన్.

లేదా

ఆ) ఎత్తితి శంకరా చల ...................... మేటి కీర్తులన్.

III. క్రింది వానిలో నాల్గింటికి సందర్భసహిత వ్యాఖ్యలు వ్రాయండి. (4 × 3 = 12)

1. కృతము దలంచి ప్రాణములు విడుతురచిన్.

2. నన్నుఁ బన్నుదక్షుఁ బట్టి తెచ్చెదన్.

3. జనుల పొందు లెస్స.

4. బలుసాకు దినియైన బ్రదుకగ గలము.

5. కీర్తి యొక్కటి భువి ఖిలము గాకుండు.

6. రాముడే రీతి లంకకు రాగలండు?

IV. క్రింది వానిలో నాల్గింటికి సమాధానాలు వ్రాయండి. (4 × 3 = 12)

1. రాజు చేయ కూడనిదోషాలను తెల్పండి.

2. దక్షుని కోసం వెదుకుచూ ప్రమథనాయకులు చేసిన పనులేవి?



Scanned with OKEN Scanner

3. రాజ సేవకులు రాజసభలో ఎలా ప్రవర్తించాలి.

4. బాల చంద్రుని చూచి, నలగామరాజు సైనికులు భయపడిన విధమెట్టిది?

5. రావణుడు తన వైభవాన్ని గూర్చి సీతతో ఏమని చెప్పాడు.

6. రాముని పరాక్రమాన్ని సీత రావణునికి ఏవిధంగా వివరించింది.

V. ఈ క్రింది వ్యాసరూప ప్రశ్నలలో మూడింటికి సమాధానాలు వ్రాయండి.

1. అ) నారదుడు ధర్మరాజుకు చెప్పిన రాజనీతిని సంగ్రహంగా తెల్పండి.

**(1 × 8 = 8)**

లేదా

ఆ) 'దక్షయజ్ఞం' పాఠ్యాంశ కథను వ్రాయండి.

2. అ) ధౌమ్యుడు పాండవులకు చేసిన ధర్మోపదేశాన్ని వివరించండి. **(1 × 8 = 8)**

లేదా

ఆ) పలనాటి యుద్ధంలో బాల చంద్రుని యుద్ధకౌశల్యాన్ని వర్ణించండి.

3. అ) సీతా రావణ సంవాదాన్ని సంగ్రహంగా వ్రాయండి. **(1 × 8 = 8)**

లేదా

ఆ) 'సీతారావణ సంవాదం' ఆధారంగా మొల్ల కవితా రీతులను తెల్పండి.



Scanned with OKEN Scanner

## సెక్షన్ – బి

**VI.** ఈ క్రింది పదాలలో నాల్గింటిని విడదీసి సంధిపేరు వ్రాయండి. **(4 × 1 = 4)**

1. దేవోత్తములు
2. ధర్మార్థములు
3. అభ్యంతరము
4. విద్వజ్జనము
5. జగన్నుతుడు
6. శతైకవృద్ధి

**VII.** ఈ క్రింది పదాల్లో నాల్గింటికి విగ్రహ వాక్యం రాసి, సమాసాల పేరు తెల్పండి.

**(4 × 1 = 4)**

1. సురవరులు
2. సహస్రాక్షుడు
3. అనేకము
4. కోపానలము
5. త్రిలోకములు
6. భయాతురుడు

**VIII.** ఈ క్రింది వానిలో ఒక దానికి లక్ష్య లక్షణ సమన్వయం చేయండి. **(1 × 4 = 4)**

1. రూపకం
2. ఛేకానుప్రాస

**IX.** క్రింది వానిలో ఒక దానికి లక్షణాలు తెల్పి, ఉదాహరణతో సమన్వయం చేయండి.

**(1 × 4 = 4)**

1. ఉత్పలమాల
2. కందం

✷✷✷



Scanned with OKEN Scanner